# నిర్దోషి ★

రచన :
"ప్రవీణ్ సుశ్రీ

[దోషి ఎవరు?...'నిర్దోషి' ఎవరు?...నిర్దోషి కానివాడే 'దోషి' అనీ... 'దోషి' కానివాడే 'నిర్దోషి' అని అర్థంలేని నిర్వచనం చెప్పి...తానూ అలాగే! అర్థంచేసుకుంటూ! అందర్నీ!... అలాగే! అర్థంచేసుకోమంటుంది!... అజ్ఞానాంధకారంలో! కొట్టుకులాడే! ఈ పాడు లోకం! అది అంతకంటే! ఏమీ చెప్పకోలేదు... దానికంతా ఇక అనూహ్యంగానే వుంటుందేమో మరి? ఇక చదవండి. ——రచయిత.]

'అది ఒక వూరు'...అనిపించుకోడానికి...ఒక ఎలిమెంటరీ స్కూలు...క్రొత్తగా స్థాపింపబడిన ఒక హైస్కూలు! రెండు–మూడు ఏవో చిన్న ఆఫీసులు—ఒక పోస్టాఫీసు—ఆస్పత్రి—ఇంకా ఏదో ఓ హోటల్ లాంటిదే—సాక్ష్యంగావున్నాయ్! ఇక పోతే! చదువుకున్నవాళ్ళను వేళ్ళమీదే లెక్కబెట్టవచ్చు! వాళ్ళు అట్టెలేరు...అటు అది పట్టణము అని ప్రగల్భాలు పలుకనూలేదు...ఇటు పల్లెయనీ పరాకు చిత్తగించనూలేదు. మొత్తానికి అది ఒక వూరు.

ఆ వూరిలో అది ఒక పూరిగుడిసె—పగిలి ఒరిగిపోయిన మట్టి గోడలు—'నా కు వు న్నా య్' అని మాత్రం అన్పించుకోడానిక్కి అక్కడక్కడ చేయివేస్తే! పొడుంగా తయారయ్యే! ఎందుకూ పనికిరాని తాటాకులూ! పరిచివున్నయ్! అంతేకాదు సకల సూర్య, చంద్ర, నక్షత్ర, నవగ్రహాలు, ఎండాకాలం, వానాకాలం, శీతాకాలం, చలికాలం...నిష్కపంగా! నిష్పాక్షితంగా! నిర్భయంగా! నిర్మోహమాటంగా! నిలువ సరైన సెలవు, ఆ చుట్టుపట్ట మరికొన్ని పూరిగుడిసెలూ! ఉండకపోలేదు సుమీ! ఉన్నాయ్ కాని, అన్నింటిలోకీ ఆ పూరిగుడిసే! ప్రత్యేకంగా, ప్రతిభావంతంగా, ప్రజ్వలిస్తోంది!

మరి అన్నింటిలోకి, ప్రత్యేకంగా, ప్రతిభావంతంగా, ప్రజ్వలిస్తూన్న ఆ పూరిగుడిసెలో నివసిస్తూన్నవారు ప్రతిపూట పస్తులనే ప్రఛండ యుద్ధాన్ని ఎదుర్కొంటూ! జీవిత యాత్రను సుఖప్రదంగానే సాగిస్తున్నారు. అంత అతుకులు బొంతగావున్న ఆ పూరి గుడిసెలో వారి జీవితమంతా అతుకుల బ్రతుకుగానుంది. వారు నిరుపేదలు అంత శిథిలావస్థలోనున్న ఆ కొంపలో రెండేరెండు జీవాలు గాలిలో రెల్లుగా! అటూ ఇటూ కొట్టుకుంటూ! గాలిలో దీపంలా మినుక్కుమినుక్కు మనే జీవితాన్ని వెలుగబెట్టున్నాయి...అవి రెండు నిండు ప్రాణాలనడానికి ఆస్కారంతదుసుమీ—అవి చిక్కి శల్యమైపోయిన సగం ప్రాణాలుమాత్రమే! ఆపూరి గుడిసెలో లక్ష్మమ్మ జీవిస్తూంది—తన ఐదేళ్ళ కొడుకు రాముతో... తన తండ్రిని తాను చూచుకొనే, తన తండ్రి తనను చూచే భాగ్యానికి నోచుకోని అభాగ్యుడు రాము. అప్పట్నించీ లక్ష్మమ్మ రాముకు తల్లీ తండ్రీ అయ్యింది. లక్ష్మమ్మ భర్త పోతూపోతూ సంపాదించి పెట్టిపోయిన ఆస్తిపాస్తులు ఆ పూరి గుడిసె ఒక జోలి...కట్టి కంచం ...ఒక మూల పగిలిన మూకుడుతప్ప అంతకంటే ఏమీ లేదు.

ఆదేవారి యావదాస్తిన్నీ. లక్ష్మమ్మ తనభర్త ఘనంగా సంపాదించి పెట్టిన ఆయాస్తి మూలంగానే... ప్రతిపూటా ప్రతిచోటా, ప్రతిపంటా, ప్రతివారిపాదాలు పట్టుకుని యాచించు కొని ప్రతివంటా రుచిచూస్తూ ఏలాగోలాగు ఆ ముష్టి జీవితాన్ని వెలిబుచ్చుతూంది.

అంతా అదృష్టంమీదనే ఆధారపడివుంది. ఓపూట పుష్టిగా తింటూ రెండోపూట తమ రెక్కల్ని డొక్కల్లోకి ఇముడ్చుకొని ఇహాన్నే మరచి మలమలా మాడ్తున్నా మరోపూట మాటనైనా మదిలో మత్తిష్కంలో మసలనీయకుండా మథనపడకుండా మధురంగానే గడిపేవారు. తినే తిండినిగురించే తిప్పలు పడ్తూంది లక్ష్మమ్మ; కట్టుకునే కట్టుబట్టలనుగురించి అట్టే కష్టపెట్టుకోదు. మానవులం అనిపించుకోడానికి మానాన్ని కాపాడుకోడానికి మాసిన చాలీచాలని మసిగుడ్డలైనా పర్వాలేదు అనే మతం ఆమెది. లక్ష్మమ్మత

దయా, దాక్షిణ్యం, ఓర్పు, అనేవి వెలలేని ఆభరణాలు ఆమె వాటిని భద్రంగానే దాచుకుంది. దొంగలు దోచుకుంటారనే భయం ఆమెకులేదు...భవిష్యత్తులో భక్తిశ్రద్ధలతో బ్రతుకుదామనే!...

రాము లక్ష్మమ్మ హృదయాన్ని రక్తాన్ని సమంగా పంచుక పుట్టాడు కాబట్టి చక్కగా అటువంటి మంచి గుణాలేలభించాయి. లక్ష్మమ్మనెవరో ఎప్పుడూ యీ ప్రశ్న వేసి వేదిస్తున్నట్టుగావుండేది. 'నీవు పోయిన తర్వాత రాము ముష్టిగతేమిటి? నీలా వలపెత్తుకోవద మేనా?' అని దీనికి లక్ష్మమ్మ ఏనాడూ సరిగ్గా సరైన సమాధానం సంతృప్తిగా చెప్పుకొని సంతోషించ గలిగేది కాదు.

అది ఒకరోజు రాత్రి పూరుమాటుమణిగింది. ఎక్కడ చూచినా నిశబ్దవాతావరణమే నిశ్చలంగానే వుండి పోయింది. వూరి గుడిసెలో డబ్బాదీపమే కాబోల్ను చీకటితో వోరా, హోరిగా పోట్లాడుతూ దాన్ని అక్కడినుండి పారద్రోలుతోంది. మధ్య మధ్య లో ఆలసిపోతూంది. అపుడు చీకటి మరల గాలిని సహా యంగా తెచ్చుకుని డబ్బా బుడ్డి దీపాన్ని అదరగొ ట్టూంది. అపుడదిమాత్రం ఓటమిని గ్రహించి మింటిలో చుక్కల్లా మినుక్కుమినుక్కు మంటూ నిరుత్సాహంగా గుడ్డిగా వెలుగుతోంది. రాము దాని అవస్థనంతా చూడలేక కాబోల్ను చినిగిపోయిన ఓపాత గోనెపట్ట మీద ముడుచుక పడుకొనివున్నాడు ఓమూల. మధ్య మధ్యలో తలగోక్కుంటున్నాడు. అటుఇటు పొర్లాడు తున్నాడు.

లక్ష్మమ్మ ఈ అవస్థనంతా చూస్తూవుంది. నిద్రా దేవత 'లక్ష్మమ్మా' అందర్ని జోకొట్టివచ్చాను, ఇక ఈవూర్లో మిగిలిందానివల్లా నీఒక్కర్తివే అంటూ దగ్గ రకు వస్తుంటే లక్ష్మమ్మమాత్రం ఎందుకో ఆమెను చూచి కసురుకుంటోంది, కోపగించుకుంటోంది. ఇక చేసేది లేక ఆమె కళ్ళెదుటే బవుగారంచేస్తూ కూచుంది. లక్ష్మమ్మ మస్తిష్కం అంత అర్ధరాత్రిలోగూడా హుషారుగానే పనిజేస్తూంది. ఆమె ఏమిటో దీర్ఘంగా ఆలోచిస్తోంది. చాలీచాలని పైటను తలను ముసుగ్గా కప్పుకొని రాము ఎదురుగా కూర్చుని, ఆ గుడ్డిదీపం వెలుగులోనే ఆతని ముఖ పవళికల్ని గమనిస్తోంది. 'అచ్చం తండ్రిపోలికే!' అనుకుంది. ఒక్కసారిగా భర్త గుర్తుకి వచ్చాడు. అంతే! కొలుకుల్లో నీళ్ళు నిండి భారంగావున్న కళ్ళ బాధను పోగొట్టి చల్లబర్చ నయ్!...ఒకనాటి ఇల్లాలు మాటలు లక్ష్మమ్మ చెవుల్లో ఇంకా గింగురుమంటూనేవున్నాయి! 'ఏమే! అడ్డ గాడిదలాగున్నావ్! నీవూ అడుక్కోవాలా? ఎక్క డకన్నా పనిజేయలేవూ?' అని. అవును అడుక్కు-





మీరు తెలుసా? మీరు ధరించియున్నది

సి. టెక్స్

బనియన్లని?

లేనిచో, నేడే "సి. టెక్స్" బనియన్లను కొని ధరించండి.

అవి :-చక్కని అల్లిక - సరైన కొలత, దీర్ఘకాల మన్నిక, ధరించితే హాయి నిచ్చును.

: తయారించువారు :

Grams :-CEETEX Phone : 21290

CHOWDAMBIKAI KNITTING CO.,

KAMARAJ ROAD : : TIRUPUR - 638604

TRADE MARK
PANJU TEX
సాటిలేని
పంజుటెక్స్
P టెక్స్ హీరో
హాంకాంగ్ ఫైన్
మరియు అనేక రకముల తయారింపులు
తయారించువారు:
ది పంజు టెక్స్‌టైల్స్
తిరుపూరు-638602.

ఆంధ్రా మరియు ఒరిస్సా జిల్లాలకు ఏజెంట్లు:
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం.

తినడానికిగూడా తనకు తాహతులేదు. అన్పించింది. లక్ష్మమ్మకు ఇంకోరోజు ఇంకోఇల్లాలిమాటలు ఒసేవ్! నీకేం రోగం? చెయ్యికాలు—అన్ని బాగున్నాయిగా? నీవూ అడుక్కొని తినాలా?' అని—అడుక్కు తినాలంటే ఓ చెయ్యో కాలో లోపించివుండాలి కాబోల్ను అనిపించింది ఆమెకు. అవును అంతే అడుక్కు తినడానికి అవి తగిన అర్హతలు. ఇంకో యిల్లాలిమాటలు, 'ఏమే మిసమిసలాడుతున్నావ్? యింకోడ్ని ఎవడ్నన్నా కట్టుకోలేకపోయావా? పోషించి పెట్టాడుగా' అని.

హు! పేదవాళ్ళకు పరువు ప్రతిష్టలు లేవనేనా ఆమె భావం? ఆత్మాభిమానాన్ని చంపుకుంటాననేనా ఆమె అర్థం? కంఠంలో ప్రాణముండగా అటువంటి నీచానికి ఒడిగట్టను. ఆ పోతురాజుగాడు రాము లేని సమయంలో ఎన్నిసార్లు నన్ను బలవంతం చేయలేదూ? వాడికేమన్నా నేను లొంగానా? 'నన్ను పెండ్లాడితే నిన్ను పువ్వుల్లో పెట్టి పూజిత్తా! అని సత్తిరాజుగాడు అంటే వాడికిలా బుద్ధి చెప్పాను' ఇవన్నీ ఆవిడ కేం తెలుసు' అని తనలో తాను అనుకుంటూ మరలా ఆ పోతురాజుగాని సత్తిరాజుగాని వస్తారేమోనని భయంతో అటుఇటు చూస్తుంది. రాము బుగ్గమీద ఓ దోమవాలింది.

రాము ఆ నిద్రలో ఒక్కసారిగా కదిలాడు. గాలి రివ్వుమంటూ వచ్చింది. ఆ బుడ్డిదీపం 'లక్ష్మమ్మా' అంటు గిలగిల కొట్టుకుంది. నాకేమి భయమన్నట్టుగా దీపంచుట్టు చేతులుంచింది లక్ష్మమ్మ. ఒక్కసారి రాము వైపు చూసింది, వాని పెదాలు కదులాడ్డం వూహించింది. ఆ అస్పష్ట కదలికా గమనంలో నిగూఢంగా నైర్లిప్తంగా వున్న భావాన్ని అర్థంచేసుకోగల్గింది. ఏమంటె అవి 'నాన్నా నాన్నా' అనే పదాలే. అవును పాపం ఆ పసిహృదయంలో ఇంకా అర్థంలేని వ్యర్థమైన ఆశ నాన్న పట్నం వెళ్ళాడనే అబద్ధం వాని మనస్సులో స్థిరపడిపోయి ఇంకా నాన్న వస్తాడనే ఆశతో ఎదురుచూస్తూ 'ఎపుడు ఇంకెపుడు వస్తాడు' అని ప్రతిరోజూ ప్రశ్నిస్తుంటె ఫలానా రోజున అని చెప్పలేకపోయినా తప్పక వస్తాడనిమాత్రం చెపుతుండేది. ప్రతినిత్యము సమస్యగా వేధిస్తూన్న ఆ ప్రశ్నకు ఏనాడూ సరైన సమాధానం చెప్పుకోలేదు. బయట కుక్కల అరుపులకు లక్ష్మమ్మ భయపడసాగింది. కళ్ళల్లో సత్తిగాడు, పోతరాజు మెదలుతున్నారు. కాని ధైర్యాన్ని తెచ్చుకొంది. తన రాముని చదివించి పెద్ద ఉద్యోగస్థుణ్ణిచేసి వాని భవిష్యత్తును బంగారంగా మార్చి తాను ఆనందించాలి అందుకు ముందు తాను అడుక్కుతినడం మానేసి ఎక్కడైనా పనికి కుదరాలి అని యీనాటికి తన మనస్సుకు సమాధానం చెప్పుకోగల్గింది.

దూరపు తెల్లవారుతున్నట్లుగవుంది. పక్షులు పూరి వాళ్ళను మేలుకొల్పడానికి కాబోలు చెట్లపైనుండి కిలకిలారావంతో ఎగిరిపోయాయి. లక్ష్మమ్మ కండ్లు నిండారులైనాయ్! ఇలాంటి ఉద్విగ్న చిత్తప్రవృత్తులతోనే ఆ ప్రగాఢ! నిశబ్దనిశీధిని ఇలా గడిపింది... ఏదో నిశ్చయించుకున్నదానిలా మనస్సును దృఢపర్చుకుంది లక్ష్మమ్మ.

♦ ♦ ♦

ఏలాగైతేనేం! రాముకి పదిసంవత్సరములు నిండాయి. ఎలిమెంటరీ చదువు పూర్తిచేసి హైస్కూలులో అడుగు పెట్టాడు. రాము చిన్నతనంనుంచే చదువులో చాలా శ్రద్ధవహించేవాడు. ఎప్పుడూ ఫస్టు క్లాసులో పాస్ అవుతూ అందరిలో మంచిపేరు సంపాదించాడు. రాము తరగతిలోనే 'గిరిధర్' అని ఒక చదువురాని బడితకాయి వెధవ వుండేవాడు 'నీలకంఠం', 'మధు' 'మోహన్' అనే మరో మూడు కోతి వెధవలు వీడి సహచరులు.

(సశేషం)